

సాక్షి గణపతికి విశేషపూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల క్షేత్రంలో లోకకల్యాణార్థమై బుధవారం సాయంత్రం సాక్షిగణపతి స్వామికి, జ్వాలా వీరభద్రస్వామికి అభిషేకం, విశేషపూజలు నిర్వహించారు.



కుష్టు వ్యాధిని తరిమేద్దాం

ఆదోనిటౌన్: ప్రారంభ దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి, నిర్మూలిద్దామని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సత్యవతి అన్నారు. బుధవారం ఆదోని పట్టణంలో డాక్టర్లు, ఆశావర్కర్లు ప్రదర్శన నిర్వహించారు.



వాడవాడలా క్రీడాసంబరం

ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలు రెండో రోజు బుధవారం హోరాహోరీగా సాగాయి. క్రీడాకారుల కోలాహలంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మైదానాలు సందడిగా మారాయి. 8లో▸

న్యూస్‌రీల్

ఆశాజనకంగా ధరలు

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో వివిధ పంట ఉత్పత్తులకు ధరలు ఆశాజనకంగా లభిస్తున్నాయి. మిర్చి, కందులు, మినుములు తదితర పంటలకు ధరలు మెరుగ్గా ఉంటున్నాయి. కర్నూలు మార్కెట్‌కు బుధవారం మిర్చి 419 క్వింటాళ్లు వచ్చింది. గరిష్టంగా రూ.25,130 ధర లభించింది. కందులు మార్కెట్‌కు భారీగానే వస్తున్నాయి. 1,062 క్వింటాళ్లు రాగా విక్రయానికి రాగా గరిష్టంగా రూ.9720 ధర పలికింది. మినుములకు రూ.9,511, ఉల్లికి రూ.2,119, మొక్కజొన్నకు రూ.2,180 ప్రకారం ధర లభించింది.

ఏపీ సీడ్స్ మేనేజర్‌గా ధనలక్ష్మి

కర్నూలు(అగ్రికల్చర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఉమ్మడి కర్నూలు జిల్లా మేనేజర్‌గా ధనలక్ష్మి నియమితులయ్యారు. ఇక్కడ మేనేజర్‌గా పనిచేస్తున్న పి.శ్రీనివాసులు ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న జె.ధనలక్ష్మి నియమితులయ్యారు. బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎలాంటి సమస్యలు లేకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు.

శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.95 కోట్లు



నగదును లెక్కిస్తున్న సేవా భక్తులు

మంత్రాలయం: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం రూ.2,95,74,004 వచ్చింది. డిసెంబర్ నెలకు సంబంధించి 26 రోజులకు హుండీ లెక్కించగా బుధవారం ముగిసింది. 26 రోజుల్లో మంచాలమ్మ, రాఘవేంద్రుల హుండీలను గణన చేశారు. ఇందులో నగదు రూ.2,89,63,504, నాణేల రూపంలో రూ.6,10,500 వచ్చింది. అలాగే కానుకల రూపేణా బంగారం 71 గ్రాములు, వెండి 439 గ్రాములు సమకూరినట్లు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు వివరించారు.

వైభవంగా ధనుర్మాస పూజలు



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ: దిగువ అహోబిలంలో ధనుర్మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. ధనుర్మాస పూజల్లో భాగంగా బుధవారం ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత ప్రహ్లాదవరదస్వామితోపాటు గోదాదేవి అమ్మవారిని యాగశాలలో కొలువుంచి వేదమంత్రోచ్చారణలతో నవకలశ స్థాపన, పంచామృతాభిషేకం, తిరుమంజనం, అర్చన నిర్వహించారు. ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గోదాదేవి అమ్మవారిని ప్రత్యేక గుడిలో కొలువైన మూలవిరాట్ గోదాదేవి అమ్మవారి సన్నిధికి తోడ్కొని వచ్చి కొలువుంచారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

జనవరి 22న తుది ఓటరు జాబితా



మాట్లాడుతున్న డీఆర్వో కె.మధుసూదన్‌రావు

కర్నూలు(సెంట్రల్): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2024 జనవరి 22వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డీఆర్వో కె.మధుసూదన్‌రావు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 2024 జనవరి 5వ తేదీన విడుదల చేయాల్సి ఉందని, అయితే గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించినట్లు చెప్పారు. బుధవారం స్పెషల్ సమ్మరీ రివిజన్–2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో డీఆర్వో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం పెండింగ్‌లోని దరఖాస్తులను 2024 జనవరి 12వ తేదీ వరకు పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించి తుది ఓటరు జాబితాలో లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను గడువులోపు పరిష్కరించినట్లు చెప్పారు. కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అనంతర రాజకీయ పార్టీల ప్రతినిధులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.



సమావేశంలో ఆర్థిక ప్రగతిపై చర్చిస్తున్న పొదుపు మహిళలు (ఫైల్)

అతివలకు ఆర్థిక సౌభాగ్యం



ఈ చిత్రంలోని మహిళ పేరు టి.ప్రియాంక. హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన ఈమె మాతశ్రీ పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. డిప్లొమా పూర్తి చేసిన ఈమె టైలరింగ్, మగ్గం వర్క్‌లో ప్రావీణ్యం సాధించారు. రెండు నెలల క్రితం కంప్యూటర్ ఎంబ్రాయిడరీకి శ్రీకారం చుట్టారు. బ్యాంకు లింకేజీ రుణంతోపాటు ప్రభుత్వం వివిధ రూపాల్లో ఇచ్చిన ఆర్థిక తోడ్పాటుతో రూ.5 లక్షల పెట్టుబడి పెట్టారు. జీవనోపాధిలో రాణించేందుకు చక్కటి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ఈమె కృతజ్ఞతలు తెలిపారు.

- మహిళా అభ్యున్నతికి 'చేయూత'నిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటి వరకు రూ.1,190 కోట్ల ఆర్థిక తోడ్పాటు
- వచ్చే నెలలో 'ఆసరా' నిధుల విడుదల
- మెరుగు పడిన జీవనోపాధులు
- టీడీపీ హయాంలో కనిపించని మహిళా సంక్షేమం

కర్నూలు(అగ్రికల్చర్): మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోంది. తరుణీమణుల జీవనోపాధులను పెంపొందించేందుకు బ్యాంకుల నుంచి విరివిగా రుణాలు ఇప్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో జిల్లాలో మగువల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా. వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాలు, జగనన్న తోడు తదితర పథకాలు మహిళల సంక్షేమానికి బంగారు బాటలు వేశాయి. ఈ పథకాల కింద ఇప్పటి వరకు జిల్లాలోని మహిళలకు రూ.1,190.19 కోట్ల లబ్ధి చేకూరింది. వచ్చే జనవరిలో సైతం మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు షెడ్యూల్ విడుదలైంది. వివిధ పథకాల ద్వారా జిల్లాలోని మహిళలకు రూ.415 కోట్ల వరకు ప్రయోజనం లభించనుంది. పొదుపు సంఘాల బ్యాంక్ ఖాతాలకు వైఎస్సార్ ఆసరా నిధులు, పొదుపు మహిళల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు వైఎస్సార్ చేయూత నిధులు జమ కానున్నాయి.

టీడీపీ హయాంలో ఇలా..

తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళల సంక్షేమానికి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదు. డ్వాక్రా రుణాల మాఫీ చేస్తానంటూ టీడీపీ అధినేత చంద్రబాబు మోసం చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదు. అప్పట్లో ముఖ్యమంత్రి, ఇతర వీఐపీల సభలకు పొదుపు మహిళలను పిలిపించేవారు. చంద్రబాబు చేసిన మోసానికి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని ఓడించి మహిళలు బుద్ధి చెప్పారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో..

మహిళల సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ పథకాలు అమలు చేస్తున్నారు. సంక్షేమ కార్యక్రమాలతో మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారు.



ఆసరా నిధుల విడుదల సందర్భంగా సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం (ఫైల్)

వైఎస్సార్ ఆసరా కింద 2019 ఏప్రిల్ 11 నాటికి స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ అప్పు నిల్వ మొత్తాన్ని నాలుగు విడతలుగా అందజేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చారు. జిల్లాలోని 17,326 పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాలకు 4 విడతల్లో రూ.363.32 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ పథకం కింద 1,73,228 మంది పొదుపు మహిళలు లబ్ధి పొందారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలకు రూ.272.80 కోట్లు, పట్టణ ప్రాంతాల మహిళలకు రూ.152.22 కోట్లు విడుదలయ్యాయి. నాలుగో విడత గ్రామీణ ప్రాంతాల మహిళలకు రూ.90.52 కోట్లు, పట్టణ ప్రాంతాల పొదుపు మహిళలకు రూ.50.43 కోట్లు మొత్తంగా రూ.140.95 కోట్లు విడుదల కానున్నాయి. ఇందుకు ప్రభుత్వం షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. జనవరి 10న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్నారు.

వడ్డీ లేని రుణాలు

కరోనా వచ్చినప్పటి నుంచి జగనన్న తోడు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులకు వడ్డీలేని రుణాలను అందిస్తోంది. ఇప్పటి వరకు ఏడు విడతలుగా నిధులు విడుదల చేసింది. ఎనిమిదో విడత నిధులు విడుదలకు రంగం సిద్ధమైంది. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో వడ్డీతో సహా చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ రీయింబర్స్ చేస్తుంది. జనవరిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా బటన్ నొక్కి చిరువ్యాపారుల బ్యాంకు ఖాతాలకు వడ్డీ విడుదల చేస్తారు. ఇప్పటి వరకు వీధి వ్యాపారులు, చిరువ్యాపారులకు బ్యాంకుల నుంచి రూ.110 కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో మహిళలకు ఇచ్చిన ఆర్థిక తోడ్పాటు

పథకం పేరు	ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటు (రూ.కోట్లలో)
వైఎస్సార్ ఆసరా	272.80
వైఎస్సార్ చేయూత	666.50
వైఎస్సార్ సున్నా వడ్డీ	140.66
జగనన్న తోడు	110.23
మొత్తం	1,190.19

వచ్చే నెలలో 'చేయూత'

మహిళల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ చేయూత పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 45 నుంచి 60 ఏళ్ల లోపు కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఏడాదికి రూ. 18,750 చొప్పున అందిస్తోంది. 2020–21 నుంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద మూడేళ్లలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలకు రూ.478.49 కోట్లు, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలకు రూ.188.01 కోట్లు ప్రకారం ఆర్థిక ప్రయోజనం లభించింది. వచ్చే ఏడాది జనవరి 29న వైఎస్సార్ చేయూత నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగో విడతలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలకు రూ.250 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది.

జీవన ప్రమాణాలు పెరిగాయి



మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తోంది. వీటికింద జిల్లాలో మహిళలకు రూ.వెయ్యి కోట్లకుపైగా ఆర్థిక ప్రయోజనం లభించింది. బ్యాంకులు కూడా గతంలో మాదిరి కాకుండా ఉదారంగా రుణాలు ఇస్తున్నాయి. ఉపాధి మెరుగుపడి మహిళల జీవన ప్రమాణాలు పెరిగాయి.

– సలీమ్‌బాషా, డీఆర్‌డీఏ–వైకేపీ పీడీ

శ్రీశైలక్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం

- డిప్యూటీ సీఎం, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ
- రూ.215.04 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కమిషనర్, చైర్మన్


శ్రీశైలం టెంపుల్: శ్రీశైలక్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డితో కలిసి ఆయన బుధవారం శ్రీశైల మహాక్షేత్రంలో రూ.215.04 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా గంగాధర మండపం వద్ద స్వామిఅమ్మవార్ల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాలు మండప నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో రూ.1,600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైల మహాక్షేత్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది సీఎం లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. గతంలో సాలు మండపాలు శ్రీకృష్ణదేవరాయలు నిర్మించారన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో సాలు మండపాలను నిర్మించడం సంతోషకరమన్నారు. క్షేత్ర వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 150 మంది క్యాడర్‌స్ట్రెంత్‌కు అనుమతులు ఇచ్చామని, దేవస్థానంలో పనిచేసే ప్రతి కార్మికుడికి సమాన వేతనం ఇస్తామని, త్వరలోనే ధర్మప్రచార మాసోత్సవాలను నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ మంత్రి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్, సభ్యులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ శ్రీశైల క్షేత్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక క్షేత్రంలో అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టామన్నారు. ఇప్పటికే రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, మరో రూ.215.04 కోట్లతో పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. మొత్తం రూ.300 కోట్లు క్షేత్రంలో అభివృద్ధి పనులకు కేటాయించినట్లు చెప్పారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ గతంలో సీఎంను శ్రీశైలానికి ఆహ్వానించేందుకు వెళ్లినప్పుడు ఆలయాల అభివృద్ధి గురించే 45 నిమిషాల పాటు చర్చించి పలు సూచనలు చేశారన్నారు. మంత్రి, ఎమ్మెల్యే, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారుల సహకారంతో క్షేత్రంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ఈఈ డి.పెద్దిరాజు, దేవదాయశాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎస్ఈ సి.పుల్లయ్య, ధర్మప్రచార పరిషత్ డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు మఠం విరూపాక్షయ్యస్వామి, జి.నరజింహారెడ్డి, ఎం.విజయలక్ష్మి, మేరాజోత్ హనుమంత్‌నాయక్, తన్నీరు ధర్మరాజు పాల్గొన్నారు.

కోవిడ్ పరీక్షా కేంద్రాలు ప్రారంభం



కోవిడ్ పరీక్షా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటరంగారెడ్డి

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో బుధవారం మూడు చోట్ల కోవిడ్ జేఎన్–1 పరీక్షా కేంద్రాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి ప్రారంభించారు. ఇందులో ఒకటి ఎఫ్ఎంసీ విభాగం, ఒకటి పీడియాట్రిక్ విభాగం, మరొకటి మెడికల్ విభాగం ఓపీ –9 వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో కోవిడ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆసుపత్రిలోని ఎఫ్ఎంసీ–కోవిడ్ జేఎన్–1 విభాగంలో 45 పడకలతో విభాగాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వాహణకు ఆసుపత్రిలో 17వేల ఆర్‌టీపీసీఆర్ కిట్లు సిద్ధంగా ఉంచామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వరరావు, కోవిడ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరికి కోవిడ్ పాజిటివ్

కోవిడ్ మహమ్మారి మళ్లీ భయపెడుతోంది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మొత్తం 84 మందికి పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. అందులో ఒకరు కర్నూలు వాసి కాగా, మరొకరు తెలంగాణా వాసిగా సమాచారం. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.

మార్గం.. సుగమం

- వాగుపై పూర్తయిన కల్వర్టు నిర్మాణం
- 12 గ్రామాలకు మెరుగుపడిన రాకపోకలు
- టీడీపీ హయాంలో పట్టించుకోని నాయకులు
- ప్రజల కష్టాలు తీర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం



వాగులో ఇలా వెళ్లాల్సిన దుస్థితి



పూర్తయిన కల్వర్టు నిర్మాణం



కృష్ణగిరి: కల సాకారమైంది. ఏళ్ల నాటి సమస్య పరిష్కారమైంది. చుంచు ఎర్రగుడి, రాగులపాడు గ్రామాల మధ్య వాగుపై కల్వర్టు నిర్మాణం పూర్తయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ రెండు గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో వాగు ఉప్పొంగి ప్రవహించేది. కల్వర్టు లేకపోవడంతో 12 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయేవి. చిన్నపాటి వర్షం వచ్చినా వాగు దాటలేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. కొందరు పీకల లోతు వరకు వచ్చిన నీటిలోనే ఈదుకుంటూ ప్రయాస పడేవారు. 40 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని, వాగుపై కల్వర్టు నిర్మించాలని టీడీపీ నాయకులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. గత ఎన్నికల సమయంలో 12 గ్రామాల ప్రజలు తాము పడుతున్న బాధలను కంగాటి శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కష్టాలను కళ్లారా చూసిన ఆమె తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కల్వర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పత్తికొండ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత వాగుపై కల్వర్టు నిర్మాణానికి అధికారులతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. రూ.43లక్షల నిధులు మంజూరు కావడంతో కల్వర్టు నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తి కావడంతో కృష్ణగిరి మండలంలోని పలు గ్రామాలకు రహదారి అనుసంధానం పెరిగింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, ఈ దారిలో వేళ్లే వాహనదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

మెరుగుపడిన రాకపోకలు

ఈ రహదారిలో డోన్ నుంచి చిట్యాల, చుంచుఎర్రగుడి మీదుగా దేవనకొండకు బస్సు సౌకర్యం ఉంది. అధిక వర్షాలు వస్తే నాలుగైదు రోజులు బస్సు సర్వీసు నిలిచిపోయేది. కొన్ని కొన్ని సార్లు దేవనకొండ నుంచి వచ్చే సమయంలో వాగు వస్తే బస్సు మధ్యలో నిలిచిపోయేది. చుంచుఎర్రగుడి నుంచి అటువైపు పొలాలు ఉన్న రైతులు సైతం వాగు ఉధృతి తగ్గేవరకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో ఈ దారిలో రాకపోకలు మెరుగు పడ్డాయి.

కష్టాలు తొలగాయి



ఒక్కోసారి పొలాలకు వెళ్లినప్పుడు వర్షం వస్తే వెంటనే ఇంటికి రావాలి, ఆలస్యమైతే వాగు ఉధృతి పెరిగి ఊరిని చేరుకోలేం. చాలా ఇబ్బందులు పడ్డం. గతంలో టీడీపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కరించలేదు. ఇప్పుడు కల్వర్టు ఏర్పాటుతో కష్టాలు తొలగిపోయాయి. –బాల వెంకటరాముడు, చుంచుఎర్రగుడి

సమస్య పరిష్కారమైంది



40 ఏళ్లుగా ఉన్న సమస్యకు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పరిష్కారం చూపారు. నిధులు మంజూరు చేయించి కల్వర్టును నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ ప్రాంతాన్ని ఎన్నో ఏళ్లుగా పాలించిన నాయకులు కల్వర్టు నిర్మాణాన్ని విస్మరించారు. ఎమ్మెల్యే చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.

– లక్ష్మీకాంతరెడ్డి, చుంచుఎర్రగుడి

అభివృద్ధికి ప్రాధాన్యం



సంక్షేమంతోపాటు అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతోంది. 40 ఏళ్లుగా కల్వర్టు నిర్మాణాన్ని టీడీపీ నాయకులు పట్టించుకోలేదు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చొరవతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. చాలా సంతోషంగా ఉంది. – కంగాటి వెంకటరామిరెడ్డి, ఎంపీపీ, కృష్ణగిరి

సచివాలయాల సహకారంతో

సుస్థిరాభివృద్ధి

- నేడు నీతి అయోగ్ సమావేశంలో వివరించనున్న జిల్లా కలెక్టర్ సృజన



కర్నూలు(సెంట్రల్): గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో సుస్థిరాభివృద్ధికి చేస్తున్న కృషిని నీతి అయోగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వివరించనున్నారు. ఢిల్లీలో జరిగే ఈ సమావేశంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కర్నూలు జిల్లాలో అమలు చేయు విధానంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎదుట కలెక్టర్ గురువారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రాల్లోని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కలెక్టర్‌ను నీతి అయోగ్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఎంపిక చేశారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ఢిల్లీకి వెళ్లారు. జిల్లాలో బాల్య వివాహాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు అమలు చేస్తున్న ప్రణాళిక, 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న బాలికలకు, గర్భిణులు, బాలింతలకు రక్తహీనత నివారణ చర్యలు, పాఠశాలల్లో విద్యార్థులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ల పంపిణీ, అంగన్‌వాడీల్లో గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, విద్యాభివృద్ధి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. అంతేకాక జిల్లాలో అమల్లో ఉన్న వివిధ పథకాలకు కేంద్రం సాయం కోరే అవకాశం ఉంది.

క్లుప్తంగా

'ఏపీ జేఏసీ అమరావతి' జిల్లా చైర్‌పర్సన్‌గా మల్లేశ్వరమ్మ

కర్నూలు(సెంట్రల్): ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్‌గా ఎస్.మల్లేశ్వరమ్మ ఎంపికయ్యారు. బుధవారం రెవెన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతి సమావేశం జిల్లా చైర్మన్ వి.గిరికుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా ఎస్.మల్లేశ్వరమ్మ, అసోసియేట్ చైర్‌పర్సన్‌గా ఎస్.లోకేశ్వరి,కో చైర్‌పర్సన్‌లుగా జ్యోత్స్న, సాలమ్మ, కార్తీక లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా ముంతాజ్, కార్యదర్శులుగా హెప్సిబా, రాచెల్ క్రైస్తు వేణి, జే.రేణుక, దేవి, ట్రెజరర్‌గా వెంకట అరుణలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ మూడేళ్లపాటు విధులు నిర్వహిస్తుందని ఆసంస్థ జిల్లా చైర్మన్ వి.గిరికుమార్‌రెడ్డి తెలిపారు.

వెటర్నరీ అంబులెన్స్‌ల్లో పోస్టుల భర్తీకి చర్యలు

కర్నూలు(అగ్రికల్చర్): డాక్టర్ వైఎస్సార్ వెటర్నరీ అంబులేటరీ సర్వీస్(1962)ల్లో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో వెటర్నరీ డాక్టర్, పారావెట్, పైలెట్(డ్రైవర్) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జీవీకే ఈఎంఆర్‌ఐ జీహెచ్‌ఎస్ జిల్లా మేనేజర్ రామకృష్ణగౌడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంచార పశువైద్యశాలల్లో డాక్టర్లుగా పనిచేసేందుకు బీవీఎస్సీ, ఎంవీఎస్సీ చేసిన వారు, విశ్రాంత పశువైద్యులు అర్హులని, వీరికి నెలకు రూ.36వేల వేతనం, మెడికల్ ఇన్సూరెన్స్, పీఎఫ్ సదుపాయం ఉంటుందని తెలిపారు. పారావెట్ పోస్టులకు వెటర్నరీలో డిప్లొమా చేసి ఉండాలని, వేతనం నెలకు రూ.15 వేలు ఉంటుందని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. డ్రైవర్ పోస్టులకు పదో తరగతి చదివి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, 36 ఏళ్లలోపు వారు అ ర్హులని తెలిపారు. నెలకు వేతనం రూ.12,200, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం ఉంటుందన్నారు. డ్రైవర్ పోస్టుల భర్తీలో స్థానికులకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9182330875, 9014774741 నంబర్లను సంప్రదించాలన్నారు.

బొమ్మిరెడ్డిపల్లెలో పట్టపగలే చోరీ

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. కల్లాల మధ్య ఉన్న ఇంటికి తాళం వేసి గొల్ల ఎల్లరాముడు భార్యతో కలిసి పొలానికి వెళ్లాడు. ఉదయం 11గంటల ప్రాంతంలో ఇంటి తలుపులు తెరిచి ఉన్నట్లు చుట్టుపక్కల వారి సమాచారం అందుకుని వచ్చి పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇంట్లో 8 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న సీఐ సురేశ్ కుమార్ రెడ్డి, ఎస్‌ఐ సంఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం సీఐ పవన్‌కుమార్ ఆధారాలు సేకరించారు. ఇదే గ్రామంలో గూడెల రవీంద్ర చౌదరి పాత ఇంట్లో చొరబడిన దొంగలు బీరువాలోని రూ.1500 నుంచి 4వేల వరకు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. అయితే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.


హొళగుందలో వాలీబాల్ పోటీలు


ఆదోని మండలం పెద్దహరివాణంలో..


ఉయ్యాలవాడలో..


బిజనవేములలో షటిల్ పోటీల్లో మహిళా క్రీడాకారులు


ఆదోని మండలం పెద్దహరివాణంలో కబడ్డీ ఆడుతున్న బాలికలు


కటారుకొండలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

వాడవాడలా క్రీడా సంబరం

- రెండో రోజూ అదే జోష్
- సందడిగా మారిన క్రీడా మైదానాలు
- ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలు రెండో రోజు బుధవారం అదే జోష్‌తో సాగాయి. క్రీడాకారుల కోలాహలంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మైదానాలు సందడిగా మారాయి. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్ విభాగాల్లో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. తమ ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులు పోటాపోటీగా తలపడుతున్నారు. కొన్నిచోట్ల విజేతలకు స్థానిక నాయకులు ట్రోఫీలు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు, యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తూ జగనన్న ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. – సాక్షి బృందం


సి.బెళగల్‌లో క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో టాస్ వేస్తున్న పీడీ రాఘవేంద్ర

భళా రాజశేఖర్

- 32 బంతుల్లో సెంచరీ



ప్యాపిలి: మండల పరిధిలోని పెద్దపొదిళ్ల సచివాలయం పరిధిలో బుధవారం పెద్దపొదిళ్ల వర్సెస్ చిన్నపొదిళ్ల జట్ల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. 10 ఓవర్ల మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన చిన్నపొదిళ్ల జట్టు 172 పరుగులు సాధించింది. అనంతరం భారీ లక్ష్య సాధనతో బరిలోకి దిగిన పెద్దపొదిళ్ల జట్టు 80 పరుగులకే ఆలౌట్ అయ్యింది. చిన్నపొదిళ్ల జట్టులో ఓపెనర్లుగా బరిలోకి దిగిన రాజశేఖర్ 32 బంతులకు 108 పరుగులు, నరేంద్ర 18 బంతులకు 52 పరుగులు సాధించి జట్టుకు భారీ స్కోరును అందించారు. సెంచరీ చేసిన రాజశేఖర్‌ను గ్రామస్తులు అభినందించారు.


గోస్పాడు మండలం దీబగుండ్లలో కబడ్డీ ఆడుతున్న దృశ్యం


ప్యాపిలి మండలం వెంగళాంపల్లిలో..


నందికొట్కూరులో క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు


నందికొట్కూరులో క్రికెట్ పోటీ

పదిలో వంద శాతం ఫలితాలే లక్ష్యం

కర్నూలు(అర్బన్): జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ, గురుకులాల్లో 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎస్.శ్రీనివాసకుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం తన చాంబర్‌లో జిల్లాలోని ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో సబ్జెక్టుల వారీగా సమీక్ష నిర్వహిస్తూ ఏ సబ్జెక్టుల్లో విద్యార్థులు పూర్‌గా ఉన్నారో గుర్తించి వారిని ఆయా సబ్జెక్టుల్లో కచ్చితంగా ఉత్తీర్ణులయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. సంక్రాంతి సెలవులకు వెళ్లే సమయంలో విద్యార్థులకు హోం వర్క్ ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు తప్పక డ్యూటీ సమయాలను పాటించాలని, విధి నిర్వహణలో ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఆయా విద్యా సంస్థలకు సంబంధించిన ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మిగుర్రప్ప, శివక్రిష్ణ, సుప్రజ, మునిశీలయ్య, రామయ్య, జమ్మన్న, షెహనాజ్, కార్యాలయ పర్యవేక్షకులు సీమోన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీటీడబ్ల్యూఓ ఎస్.శ్రీనివాసకుమార్

జనవరి 12 నుంచి ఎస్టీయూ వజ్రోత్సవాలు

కర్నూలు(టౌన్): వచ్చే ఏడాది జనవరి 12, 13 తేదీలలో కర్నూలులో నిర్వహించనున్న ఎస్టీయూ వజ్రోత్సవాలను విజయవంతం చేయా లని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి తిమ్మన్న పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్టీ యూ భవన్‌లో వజ్రోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ 1946 సంవత్సరం జూన్ 9న ఎస్టీయూ ఆవిర్భవించిందని.. 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా డైమెండ్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోకారి, హనుమంతరెడ్డి, గోవిందనాయక్, మాదన్న తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయం సమీపంలోని పరమాన్‌దొడ్డి గ్రామ క్రాస్ దగ్గర బుధవారం సాయంత్రం రెండు బైకులు ఢీకొనటంతో ఒక సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్, ఇద్దరు నవోదయ ఉద్యోగులకు గాయాలయ్యాయి. ఆదోని మండలం మదిరి గ్రామానికి చెందిన ఏ.వీరప్ప ఢిల్లీలో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కోసిగికి వెళ్లిన కానిస్టేబుల్ ఎమ్మిగనూరుకు బైక్‌పై వచ్చి స్నేహితుడితో మాట్లాడి ఆదోనికి వెళ్తున్నాడు. నవోదయ విద్యాలయం ఎల్‌డీసీ ఎల్లప్ప, ఎలక్ట్రీషియన్ నబీలు ఫారం దగ్గర టీ తాగి తిరిగి విద్యాలయానికి బైక్‌పై వెళ్తున్నారు. రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. ప్రమాదంలో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఎ.వీరేష్‌కు తలకు బలమైన గాయాలయ్యాయి. నవోదయ విద్యాలయ ఎల్‌డీసీ ఎల్లప్పకు తీవ్రగాయాలు కాగా, నబీ తలకు గాయం అయింది. గాయపడ్డ కానిస్టేబుల్‌ను 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించగా, నవోదయ విద్యాలయ వాహనంలో ఎల్లప్ప, నబీలను ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కానిస్టేబుల్ ఎ.వీరప్పను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.


ప్రమాదంలో గాయపడ్డ సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ వీరప్ప, నవోదయ ఉద్యోగి ఎల్లప్ప

వంద రోజుల ప్రణాళికపై అశ్రద్ధ!

- విడుదలైన 'పది' పరీక్షల షెడ్యూల్
- వెనుకబడిన విద్యార్థులను గుర్తించడంలో నిర్లక్ష్యం
- ఫలితాల పెంపుపై కనిపించని కసరత్తు

కర్నూలు సిటీ: పదో తరగతి ఫలితాల పెంపునకు వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు వెనుకబడిన విద్యార్థులను గుర్తించలేదు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలు బేఖాతర్ అవుతున్నాయి. ఒక్క కేజీబీవీల్లో మాత్రమే 100 రోజుల ప్రణాళికను తయారు చేసుకుని అమలు చేస్తున్నారు. మిగిలిన యాజమన్యాల్లో ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. జిల్లా విద్యాశాఖ, జిల్లా సాధారణ పరీక్షల విభాగం అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పాఠశాల విద్యాశాఖ ఇటీవలే టెన్త్ పరీక్షల షెడ్యూల్ జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. అయితే జిల్లాలో ఇంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం పరీక్షలకు ఎలాంటి సన్నద్ధత చర్యలు తీసుకోలేదు.

పర్యవేక్షణ కరువు

జిల్లాలో అన్ని యాజమాన్యాలకు చెందిన హైస్కూళ్లు 506 ఉండగా ఇందులో 41,008 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరు ఇటీవలే సమ్మెటివ్–1 పరీక్షలు రాశారు. ఈ ఫలితాలను బట్టి చదువులో వెనుకబడిన విద్యార్థుల గుర్తించి, ఆయా సబ్జెక్టు టీచర్లతో రెమిడియల్ తరగతులు నిర్వహించాలి. ఏఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ప్రత్యేకంగా విద్యార్థులను దత్తత తీసుకోవాలి. కానీ ఇంత వరకు వెనుకబడిన విద్యార్థులనే గుర్తించలేదు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో గంట పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, ఈ తరగతులను రెగ్యులర్‌గా పర్యవేక్షించేందుకు సెప్టెంబర్‌లోనే డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలకు బాధ్యతలు అప్పగించారు. ఇంత వరకు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రత్యేక తరగతులు నామమాత్రంగా నిర్వహిస్తున్నారు.

సమీక్షలు ఏవీ?

పదో తరగతి విద్యార్థులకు డిసెంబర్ నెలాఖరులోపు సిలబస్ పూర్తి కావాలి. కానీ ఎంత వరుకు సిలబస్ పూర్తి చేశారు..ఇంకెంత కావాల్సి ఉంది అనే విషయంపై సమీక్షించే వారే కరువయ్యారు. ఏపీ మోడల్ స్కూళ్లలో అయితే ఏమీ జరుగుతుందో అడిగే దిక్కు లేకుండా పోయింది. ఆ స్కూళ్ల పర్యవేక్షణను గాలికి వదిలేశారు. రెగ్యులర్ ఆఫీసర్ లేకపోవడంతో ఇన్‌చార్జ్ బాధ్యతలు ఓ అధికారికి అప్పగించారు. దీంతో ఆయన పూర్తి స్థాయిలో పర్యవేక్షించే అవకాశం రావడం లేదు. కేవలం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు మేల్కొకపోతే 'పది' ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

పర్యవేక్షణ పెంచుతాం



పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ నెల చివరి లోపు అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి చేయాలని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చాం. దీంతో పాటు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని చెప్పాం. ఈ నెల 28వ తేదీ నుంచి పది విద్యార్థులకు రివిజన్ టెస్టులు నిర్వహించనున్నాం. పర్యవేక్షణను పెంచుతాం.

– రంగారెడ్డి, డీఈఓ

మందుబాబులకు జైలు శిక్ష

నంద్యాల(వ్యవసాయం): మద్యం తాగి వాహనం నడిపిన మందుబాబులకు సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డి గారి రాంభూపాల్‌రెడ్డి బుధవారం జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన గొంగటి అభిషేక్, కట్టుబడి సురేష్ మద్యం తాగి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరచగా నేరం రుజువు కావడంతో కట్టుబడి సురేష్‌కు ఎనిమిది రోజులు, గొంగటి అభిషేక్‌కు పది రోజులు జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

బోగోలులో అక్రమంగా గ్రావెల్ తరలింపు

కర్నూలు (న్యూటౌన్): వెల్దుర్తి మండలం బోగోలు గ్రామంలోని సర్వే నంబర్ 115/సీలో అక్రమంగా 8,158 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తరలించినట్లు తమ విచారణలో తేలిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం బోగోలు గ్రామ పరిధిలోని మైనింగ్ అధికారులు తనిఖీలు చేపట్టారన్నారు. కుమార్‌రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా గ్రావెల్ తరలించారని విచారణలో తేలిందన్నారు.తనిఖీల్లో విజిలెన్స్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్‌మురహరి,టెక్నికల్ అసిస్టెంట్‌దిలీప్,సిబ్బంది పాల్గొన్నారు.